




# కరపత్రం

SINCE 2014

శనివారం జూలై 11, 2026 సంపుటి : 2 సంచిక : 269 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4




## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

### డిప్యూటి సిఎం అభ్యర్థనతో

# సిఎం రేవంత్ అంగీకారం



**ఖమ్మం,జూలై10 :**
ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు. 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.



## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

### రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ.

# 67,000 కోట్ల రుణాలు

- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,జూలై10 :**
తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్దాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?


2 లో

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి

**హైదరాబాద్,జూలై10 :**
మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు.



2లో..

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన

**సిద్దిపేట,జూలై10 :**
ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గ చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు. నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



### కాళేశ్వరంపై

## కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల


2లో..

**హైదరాబాద్,జూలై10 :**
కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

### డిపెండెంట్ ఉద్యోగాలపై

## పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యధాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ


2లో..

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై10 :**
సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ-2 ను సందర్శించారు.



### కమీషన్ల కోసమే

## కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన

**నల్లగొండ,జూలై10 :**
కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

2లో..

## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

- హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
- ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
- ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్,జూలై10 :**
ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు.

02



## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి

పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి

'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఊఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదలలేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి

వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి

ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు

ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

## దంపతుల మిస్సింగ్ కేసులో కొత్త కోణం

# అధిక వడ్డీ ఆశతో 50 కోట్లు ముంచినట్లు వెల్లడి

**- పలువురి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్‌లోని చెర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో స్విట్జర్లాండ్‌కు వెళ్లినట్లు చెప్పి అదృశ్యమైన దంపతుల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. తొలుత మిస్సింగ్ కేసుగా నమోదైన ఈ ఘటనలో తాజాగా భారీ ఆర్థిక మోసం ఆరోపణలు వెలుగులోకి రావడంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. పబ్బా చంద్రశేఖర్ (51), ఆయన భార్య పబ్బా స్వప్న (42) జూన్ 22న స్విట్జర్లాండ్‌కు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అయితే ఆ తర్వాత జూలై 8 వరకు వారు కుటుంబ సభ్యులను ఫోన్ లేదా ఇతర మార్గాల్లో సంప్రదించలేదు. ఇద్దరి మొబైల్ ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో అనుమానం వ్యక్తం చేసిన వారి కుమార్తె పబ్బా శ్రేయ చెర్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దంపతుల ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వారం రోజుల క్రితమే పబ్బా చంద్రశేఖర్ దంపతులపై పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎక్కువ వడ్డీ ఇస్తామని, వివిధ పెట్టుబడి పథకాల పేరుతో డబ్బులు పెట్టిస్తామని చెప్పి సుమారు రూ.50 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లో పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించిన అనంతరం పబ్బా చంద్రశేఖర్ దంపతులు స్విట్జర్లాండ్‌కు వెళ్లి అక్కడే తలదాచుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మిస్సింగ్‌గా కనిపిస్తున్న ఈ ఘటన వెనుక ఆర్థిక నేరం కోణం కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దంపతులు నిజంగా స్విట్జర్లాండ్‌కు వెళ్లారా.? ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు.? వారు దేశం విడిచి వెళ్లడానికి ముందు ఆర్థిక లావాదేవీలు ఎలా జరిగాయి.? అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అలాగే మోసం ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలిస్తూ.. ఈ రెండు కేసుల మధ్య సంబంధం ఉందా అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు దంపతుల ప్రయాణ వివరాలు, బ్యాంకు లావాదేవీలు, బాధితుల ఫిర్యాదులు, విదేశీ ప్రయాణ రికార్డులను పరిశీలిస్తూ కేసును ఛేదించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హైదరాబాద్‌లో సంచలనంగా మారింది.

## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

మొదటిపేజీ తరువాయి

ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈ÷ఒ) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఫిల్మ్ నగర్‌లో దనటుడి ఇంట్లోకి దూసుకొచ్చిన కారు

### మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకులు

హైదరాబాద్ ఫిలింనగర్‌లో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి నేరుగా టాలీవుడ్ నటుడు ధర్మ నివాసంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇంటి గేటు, ప్రహరీ గోడ ధ్వంసమయ్యాయి. అయితే ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కారులో ప్రయాణిస్తున్న యువకులు అతివేగంగా వాహనాన్ని నడపడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు రోడ్డుపై నుంచి నేరుగా నటుడు ధర్మ ఇంటి ప్రాంగణంలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఘటన సమయంలో కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ధర్మ కుటుంబ సభ్యులు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని కారులో ఉన్న యువకులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు.

## గురజాడ తొలి స్నాతకోత్సవం విశాఖలో తగదు

### విజయనగరంలోనే నిర్వహించాలని కోరిన బొత్స

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ గురజాడ-విజయనగరం తొలి స్నాతకోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహించాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని బొత్స సత్యనారాయణ తన లేఖలో కోరారు.జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవంపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు బొత్స లేఖ రాశారు. ఈ లేఖలో బొత్స.. స్నాతకోత్సవానికి ఆహ్వానం

అందించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలో విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించడం సముచితమని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయని లేఖలో తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లా ప్రజల గౌరవం, ఆనందం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగర ప్రజల అభిప్రాయాలను గౌరవించి, జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని విజయనగరంలోనే నిర్వహించేలా నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని గవర్నర్‌ను కోరారు. విజయనగరం ప్రజల అసంతృప్తి, నిరసనలను ఈ లేఖ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకువస్తున్నట్టు బొత్స తెలిపారు.

## గచ్చిబౌలిలో వాటర్ ట్యాంకర్ బీభత్సం

### టూవీలర్‌ను ఢీకొనడంతో యువతి మృతి

హైదరాబాద్ గచ్చిబౌలిలో వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అదుపు తప్పి రోడ్డుపై వెళ్తున్న యువతులను ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం జరిగింది. హాస్టల్ లో ఉంటూ ప్రైవేట్ జాబ్స్ చేస్తున్న యువతులలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి ఫ్లై ఓవర్ వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది . వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి యాక్టివాపై వెళ్తున్న యువతులపైకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో గచ్చిబౌలిలోని హాస్టల్ లో ఉంటూ సేల్స్ గర్ల్ గా పనిచేస్తున్న మల్లం భవాని(23) ఘటనాస్థలిలోనే చనిపోయింది. ఆమె స్నేహితురాలు సుభాషిని (30) తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. భవాని, ఆమె స్నేహితురులా సుభాషిని అంజయ్య నగర్ లోని హాస్టల్ లో ఉంటున్నారు. గచ్చిబౌలి త్రిబుల్ ఐటీ నుండి అంజయ్య నగర్ కు యాక్టీవ పై వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. వీరు ప్రయాణిస్తున్న యాక్టివా స్కూటీని వెనక నుంచి వేగంగా వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన మల్లం భవాని అక్కడికక్కడే మృతి చెందగా సుభాషినికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.భవాని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంక్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట ఆడుఉతన్న ఐదుగురి పట్టివేత

### డ్రో కెమెరాలతో చీనీ తోటల్లో జూదరలు గుర్తింపు

కడప జిల్లా వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తులూరు గ్రామంలో జూదమాడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వేంపల్లి సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా పెట్టగా.. చీని తోటలో పేకాడుతున్న కొందరు డ్రోన్ కెమెరాకు చిక్కారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకోగా.. నిందితులు పారిపోయే ప్రయత్నం చేశారు. అధికారులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. రూ.8,990 నగదు స్వాధీనం చేసుకున్నారు. డ్రోన్ల పహారాలో అక్రమ గంజాయి సాగు, పేకటారాయుళ్ల ఆగడాలకు పోలీసులు చెక్ పెడుతున్నారు. నిర్మానుష్య ప్రాంతాలతోపాటు తోటలు, అడవుల్లో కూడా డ్రోన్లు పహారా కాస్తున్నాయి. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతోంది. ఓ చీని తోటలో పేకాట ఆడుతూ అడ్డంగా పోలీసులకు దొరికిపోయారు జూదరులు .ఐదుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.8,990 నగదు స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే.. డ్రోన్ పహారా విషయాన్ని ముందుగానే గుర్తించిన జూదరులు.. పోలీసులు వస్తున్నట్లు గమనించారు. దీంతో పేక ముక్కలు, నగదు అక్కడే వదిలేసి.. తలో దిక్కుకు పరుగెత్తారు. పోలీసులు వెంబడించిన పట్టుకున్నారు. అనంతరం వారిని వేంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదంతా డ్రోన్ కెమెరాల్లో రికార్డ్ అయింది.

## రావణ్ వెనక్ వైకాపా మాస్టర్ మైండ్

### మంత్రి కందుల దుర్గేశ్ ఆరోపణ

యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ వెనుక వైకాపా ఉందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. జోసెఫ్ స్నేహితుడు గగన్ తాజాగా వైకాపా అధ్యక్షుడు జగన్‌ను కలిశారని చెప్పారు. రావణ్‌కు సాయం చేయాలని వైకాపా నేత దేవినేని అవినాశ్‌కు జగన్ సూచించారన్నారు. జడ శ్రావణ్‌కుమార్ వెనుక కూడా ఆ పార్టీ ఉందన్నారు. క్రైస్తవులను రెచ్చగొట్టి మతకలహాలు సృష్టించాలని వీరంతా చూస్తున్నారు. ఏలూరు సభలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. హిందూ దేవుళ్లను కించపరిచేలా జోసెఫ్ మాట్లాడాడు. నాస్తికులైతే ఏ దేవుడినీ నమ్మరు.. కానీ కొందరినే నమ్ముతానని అతడు అన్నాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. . రూ.25 కోట్లు ఖర్చు పెట్టానన్న జడ శ్రావణ్‌కు అంత డబ్బెలా వచ్చిందన్నారు. జోసెఫ్, ప్రకాశ్‌రాజ్, జడ శ్రావణ్‌కు వైకాపా నుంచి సాయం అందుతోంది. కూటమి బంధాన్ని దెబ్బతీయడమే వారందరి లక్ష్యం అని కందుల దుర్గేశ్ అన్నారు.

## ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు

### ప్రత్యేక దృష్టి పెట్టిన నగర పోలీసులు

**- అత్యాధునిక సాంకేతికతో అరికట్టే చర్యలు**

ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నగర పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టీజీఐసీసీసీలో సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 80 క్రిటికల్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్‌పై నమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల్లో 99 శాతం రిపీటెడ్ వైలేషన్స్ ఉన్నట్లు వెల్లడించారు. తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై నిఘా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, లేన్ క్రమశిక్షణ పాటించక పోవడం వంటి ఉల్లంఘనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఓఆర్ఆర్‌పై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యలో వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపవద్దని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు. వాహనం ఏదైనా కారణంతో ఆగిపోతే వెంటనే 14449 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్

### అప్రమత్తమైన చైనా ప్రభుత్వం

చైనా వైపు మరో రక్కసి తుఫాను దూసుకొస్తోంది. తూర్పు తీరంవైపు బావి తుఫాను వస్తోందని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుఫాను తీవ్రత అంతకంతకూ పెరుగుతున్న రీత్యా వాతావరణ శాఖ గురువారమే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శనివారం తుఫాను మొదట తైవాన్‌ను తాకి అనంతరం చైనాలోని ఫుజియన్, జెజియాంగ్ ప్రావిన్సుల్లో తీరాన్ని తాకనుంది. ప్రభావిత ప్రావిన్సుల్లో 40 సెంటీమీటర్ల వరకూ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు.రక్కసి తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. తీరానికి సమీపంలోని 17 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. 1.70 లక్షల మంది విపత్తు నిర్వహణ సిబ్బందిని సిద్ధంగా ఉంచింది. తీర ప్రాంతాలతో పాటూ బీజింగ్ వరకూ తుఫాను ప్రభావం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నమే రాజధాని బీజింగ్‌లో అధికారులు ఎమ్జంగ÷న్సీని ప్రకటించారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. క్రీడాకార్యక్రమాలను వాయిదా వేశారు. ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు, గాలులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. తైవాన్‌లో కూడా హైఅలర్ట్ ప్రకటించారు. పలు ప్రాంతాల్లో ఇప్పటికే విమాన సర్వీసులు నిలిచిపోయాయి. హాంకాంగ్ ఎయిర్‌లైన్స్ పలు విమాన సర్వీసులను రద్దు చేసింది. గ్రేటర్ బే ఎయిర్‌లైన్స్ కూడా పలు విమాన సర్వీసులను నిలిపివేసింది. మిగిలిన విమానాలను దారి మళ్లించింది.

# క్రైస్తవుల హృదయాల్లో క్రీస్తు లేదు

# దళిత క్రైస్తవుల పేరుతో ఈ విద్వేషం ఎందుకు?

**శివప్రసాద్,మేనేజింగ్ ఎడిటర్**

**క్రీస్తు అందరినీ ప్రేమించమని చెబితే..భారత క్రైస్తవులు తోటి హిందువులను, సాటి హిందూ మతాన్ని ద్వేషిస్తున్నారు**

- **అందుకే భారతీయ క్రైస్తవుల హృదయాల్లో క్రీస్తు లేదు..అని అందరూ భావించే పరిస్థితి వచ్చింది.**

మొన్న జూన్ 28 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు లో “దళిత క్రైస్తవ సమర శంఖారావం”పేరుతో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్రైస్తవ పాస్టర్లు,కరడు గట్టిన క్రైస్తవులుగా చెప్పుకుంటున్న వారి కార్యకలాపాలపై అనుమానం లేవనెత్తుతున్నది.

అసలు క్రైస్తవం యొక్క స్వరూపం ఏమిటి అనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా చర్చకు వచ్చింది.

**ఈ సమావేశంలో శాంతియుత ప్రజాస్వామ్య పోరాటాన్ని పక్కనబెట్టి, రాజకీయ నాయకులపై శారీరక దాడులను ఉద్దేశించేలా మాట్లాడటం, వర్గాల మధ్య విద్వేషాలు రేపడం వంటి హింసాత్మక ధోరణిని వక్తలు ప్రదర్శించారని ఆరోపణలు వచ్చాయి.**

ఈ సభలో జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడా శ్రావణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు డెప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులను ఉద్దేశించి తీవ్రమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని ఏలూరు త్రీ-టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయ్యాయి.
రఘురామ కృష్ణంరాజు “నాలుక కోసి” డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపుతాను అని ఆయన చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా మరియు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని పోలీసులు ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేశారు.
బచ్చలకూరి జోసెఫ్ అనే క్రైస్తవుడు “కాళ్లు నరికేస్తాం, పవన్ కళ్యాణ్ నోట్లో....” అంటూ కించపరుస్తూ, హింసను ప్రేరేపిస్తూ మాట్లాడిన తీరుతో అతనిపై కేసు నమోదు అయింది. “ఉపా” UAPA చట్టం కింద అతను ఇప్పుడు జైలులో ఉన్నాడు.
పచ్చి క్రైస్తవునిగా చెప్పుకునే ఈ బచ్చలకూరి జోసెఫ్ హిందూ రావణుని పేరు చెప్పుకొని చెలరేగుతున్న తీరు, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వైనం భారత రాజ్యాంగ వ్యతిరేకం.
**ఈ ధోరణి శాంతి మతంగా చెప్పుకునే క్రైస్తవం యొక్క లోతైన రహస్య రూపాన్ని చాటుతున్నదని విమర్శకులు అంటున్నారు.**

క్రైస్తవం శాంతిని బోధిస్తున్నదా? లేక హింసను బోధిస్తున్నదా? అనే సహజమైన ప్రశ్న ఇప్పుడు భారతదేశ ప్రజల మనసుల్లో ఉదయించింది.
క్రైస్తవ మత స్థాపకుడు జీసస్.. జీసస్ క్రైస్ట్ శాంతి ప్రబోధాన్ని ఈ కుహనా క్రైస్తవులు అనుసరిస్తున్నారా?.. లేక వ్యతిరేకిస్తున్నారా?

అసలు ఈ క్రిప్టో క్రైస్తవుల హృదయాల్లో క్రీస్తు ఉన్నాడా అనే బలమైన ప్రశ్న కు జవాబు చెప్పాల్సిన బాధ్యత భారత దేశ క్రైస్తవ సమాజం మీద ఉన్నది.
నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను.. (మత్తయి 22:39) అని బైబిల్ లో క్రీస్తు బోధించినది క్రైస్తవులు మరచిపోయారు.
అందుకే క్రైస్తవుల హృదయాలలో క్రీస్తు లేదు అనే అభిప్రాయం అందరిలో బలంగా నాటుకున్నది.

- **క్రైస్తవులు ఈ విషయాన్ని, ప్రేమను, సహనాన్ని మరచిపోయిన క్రిప్టో క్రిస్టియన్ లు హిందూ మతాన్ని ద్వేషించడం క్రీస్తు బోధనలను వ్యతిరేకించడమే కదా!**

- **పొరుగు హిందూ మతాన్ని ప్రేమించలేని క్రైస్తవుల హృదయాలలో క్రీస్తు లేదు.. అనే వాదనలో తప్పులేదు.**

### అసలు క్రైస్తవం శాంతి మతమేనా?

- **ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ మతం జరిపిన హింస, మారణ హోమం భారతదేశంలోని సాధారణ క్రైస్తవులకు తెలవదు**

చరిత్రలో క్రైస్తవ మతం పేరుతో అనేక యుద్ధాలు జరిగాయి. క్రైస్తవ మతంలోని అంతర్గత విభేదాల వల్ల అంతులేని హింస జరిగింది.
ఇతర మతాలపై జరిగిన దాడులే కాకుండా, క్రైస్తవ మతంలోని విభిన్న వర్గాలైన క్యాథలిక్, ప్రొటెస్టంట్ ల మధ్య జరిగిన రక్తపాతాల చరిత్ర చర్చ్ లలో బోధించరు.క్రీ.శ. 1095 -- 1291 ల మధ్య జరిగిన క్రూసేడులు క్రైస్తవ మతం లోని శాంతి వచనాల అసలు రూపం తెలుపుతాయి. ముస్లింల ఆధీనంలో ఉన్న పవిత్ర భూమి జెరూసలేం ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి పోప్ పిలుపుతో యూరప్ క్రైస్తవ రాజులు జరిపిన పవిత్ర యుద్ధాలు ఈ అశాంతి చరిత్రకు సాక్ష్యం చెబుతాయి.సుమారు రెండు శతాబ్దాల పాటు జరిగిన ఈ 9 ప్రధాన యుద్ధాలలో లక్షలాది మంది ముస్లింలు, యూదులు మరియు క్రైస్తవులు ప్రాణాలు కోల్పోయారు.

### క్రీ.శ. 1618 -- 1648 మధ్యన ముప్పై ఏళ్ల యుద్ధం


ఇది యూరప్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన మత యుద్ధం. రోమన్ క్యాథలిక్కులకు, ప్రొటెస్టంట్లకు మధ్య జరిగిన ఈ అంతర్గత యుద్ధంలో జర్మనీ మరియు పరిసర ప్రాంతాలలో దాదాపు 80 లక్షల మంది (8 మిలియన్లు) మరణించారు.

### ఫ్రెంచ్ మత యుద్ధాలు..క్రీ.శ. 1562 -- 1598

ఫ్రాన్స్‌లో క్యాథలిక్కులకు, ‘హ్యూగెనాట్స్’ అని పిలవబడే ప్రొటెస్టంట్లకు మధ్య జరిగిన అంతర్గత యుద్ధాలు. ఇందులో భాగంగా 1572లో జరిగిన “సెయింట్ బార్తోలోమియో డే మారణహోమం” లో వేలాది మంది ప్రొటెస్టంట్లను క్యాథలిక్కులు క్రూరంగా ఊచకోత కోశారు.

### ఇన్విజిషన్ హింస..12వ శతాబ్దం

క్రైస్తవ చర్చి నిబంధనలను ఎదిరించిన వారిని,




ఇతర మతాల నుండి బలవంతంగా మారినట్లు అనుమానం ఉన్నవారిని.. హెరెటిక్స్ ని శిక్షించడానికి చర్చి ఈ ×అనబఱంఙ్ఱశీఅ వ్యవస్థను తెచ్చింది. స్పెయిన్, పోర్చుగల్ దేశాలలో “స్పానిష్ ఇన్విజిషన్” పేరుతో వేలాది మందిని సజీవ దహనం చేయడం, క్రూరమైన పద్ధతుల్లో హింసించడం చేశారు.

### చేతబడి వేట..Witch Hunts

మధ్యయుగంలో చర్చి ఆధ్వర్యంలో “చేతబడి” చేస్తున్నారనే నెపంతో వేలాది మంది మహిళలను మంత్రగత్తెల పేరుతో లక్ష్యంగా చేసుకున్నారు. యూరప్ అంతటా దాదాపు 40,000 నుండి 60,000 మంది మహిళలను విచారణ పేరుతో సజీవ దహనం చేశారు లేదా ఉరితీశారు.

### తైపింగ్ తిరుగుబాటు

క్రీ.శ. 1850 -- 1864 మధ్యన చైనాలో “హాంగ్ క్సియుక్వాన్” అనే వ్యక్తి తాను ‘యేసుక్రీస్తు తమ్ముడినని’ ప్రకటించుకుని, ఒక కొత్త క్రైస్తవ విభాగాన్ని ..Taiping Heavenly Kingdom ను స్థాపించాడు. క్వింగ్ రాజవంశానికి వ్యతిరేకంగా అతను చేసిన ఈ మతపరమైన యుద్ధంలో 20 మిలియన్ల ప్రజలు.. అంటే
దాదాపు 2 కోట్లకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.
ఇది మానవ చరిత్రలోనే అత్యంత రక్తపాత యుద్ధాలలో ఒకటి.

### స్థానిక సంస్కృతులపై వలసరాజ్యాల హింస

అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలలో స్పానిష్, బ్రిటిష్, పోర్చుగీస్ దేశాలకు చెందిన యూరప్ సామ్రాజ్యాలు దండయాత్రలు చేసినప్పుడు, స్థానిక తెగలయిన “రెడ్ ఇండియన్స్”, “అజ్టెక్స్” లను క్రైస్తవంలోకి మార్చడానికి బలవంతపు పద్ధతులు ఉపయోగించారు. వారి సంస్కృతులను, మతపరమైన కట్టడాలను పూర్తిగా ధ్వంసం చేశారు.

- **భారతదేశం కూడా ఈ వలస రాజ్యాల దాడులకు గురైంది**

ఆధునిక చరిత్రకారుల ప్రకారం మతం పేరుతో, మత విశ్వాసాల పేరుతో రాజకీయ అధికారం, భూభాగాల విస్తరణ మరియు ఆర్థిక ప్రయోజనాలు,ధనం, లూటీ ప్రధాన పాత్ర పోషించాయి.
క్రైస్తవ మతం యూరప్ దేశాల సామ్రాజ్య విస్తరణకు మాత్రమే ఉపయోగపడింది.

**రాజ్యస్థాపన తరువాత బలవంతంగా వారి క్రైస్తవ మతాన్ని స్థానిక ప్రజలపై రుద్దడమే ఈ యూరప్ చర్చ్ ల ప్రధాన కార్యక్రమంగా సాగింది.**

ఈ చరిత్ర మన భారతీయులకు తెలియకుండా బ్రిటిష్ వారు, వారి మానస పుత్రులైన భారతీయులు “క్రైస్తవం శాంతి మతం” అని తీవ్రంగా ప్రచారం చేశారు.
క్రైస్తవులు భారతదేశంలో విద్యాసంస్థలను స్థాపించి మనకు జ్ఞానం బోధించారని, ఆసుపత్రులు నిర్మాణం చేసి భారతీయులకు వైద్య సేవలు అందించారని ఊకదంపుడు ప్రచారంతో శతాబ్దాలుగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారంతో వారి హింసను అణచివేతను మరిచిపోయేలా చేయడం ఈ మతోన్మాదుల ఉద్దేశం

- **భారతీయులు నిజమైన విశ్వ మానవులు, శాంతి కాముకులు.. కాబట్టే ఇస్లాం మతాన్ని క్రైస్తవ మతాన్ని ఆదరించారు.**

ఇస్లాం మతంలోని జిహాదీ మనస్తత్వమే, క్రైస్తవుల క్రూసేడ్ సిద్ధాంతం.ఈ రెండు మతాలు కూడా హీబ్రూ అరబిక్ భాషల నుండి, వారి సంస్కృతుల నుండి పుట్టినవి.
వీరిది హింసా సంస్కృతి.

క్రైస్తవం నిజమైన శాంతి మతమే అయితే, దేశవ్యాప్తంగా ఈ బూటకపు క్రిస్టియన్ లు హింసా వాదాన్ని ఎందుకు ప్రేరేపిస్తున్నారు?

ఈ హింసా వాదం వెనుక దాగివున్న మర్మం ఏమిటి? శాంతి పేరుతో జరుగుతున్న కుట్రలు ఏమిటి?
భారతదేశ వ్యాప్తంగా క్రైస్తవులు హిందువుల పేరు పెట్టుకుని చాప క్రింది నీరులా కుట్రలు చేస్తున్నారని ఇంటలిజెన్స్ ఏజెన్సీలు సాక్ష్యాలతో సహా, రుజువులతో సహా కుట్రలను బయటపెడుతున్నాయి.

**రాజ్యాంగం చేత పట్టుకొని తిరిగే నాయకులు, రాజ్యాంగ వ్యతిరేక మత కుట్రలను ఎందుకు ప్రశ్నించడం లేదు**

- **ఈశాన్య రాష్ట్రాలలో బైబిల్ రాజ్యం తీసుకొస్తామని ప్రకటించడం, ఎన్నికల మేనిఫెస్టోలో క్రైస్తవ రాజ్య పాలన తెస్తాం అని ప్రచురించడం రాజ్యాంగ వ్యతిరేకం కాదా? ఇది మత సహనం అవుతుందా?**

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మైనార్టీల పేరుతో, మత స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న కుట్రలు ఇప్పుడు వాటికవే బయటపడుతున్నాయి.

- **భారతీయుల సహన శక్తి పరీక్ష ముగిసిపోయింది. కొత్త తరం, జెన్ జి తరం ఇప్పుడు నూతన శక్తితో దేశ రక్షణకు, దేశ సంస్కృతి రక్షణకు నడుంబిగించింది.**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని ఏలూరులో జరిగిన దళిత క్రైస్తవ సమర శంఖారావం హక్కుల పోరాటం కాదు. అది భారత రాజ్యాంగానికి భారత చట్టాలకు సవాలుగా నిర్వహించిన ఒక సమావేశం. అది ఒక దేశ వ్యతిరేక భావజాలం.

మైనారిటీల పేరుతో, మత స్వేచ్ఛ పేరుతో చెలరేగుతున్న మత విద్వేషాలకు సంకేతం ఈ బూటకపు దళిత క్రైస్తవ సమావేశం.
మన దేశం ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రజలు సుఖశాంతులతో ఉంటారు.
హింసతో అరాచకంతో సమాజం అట్టుడికితే ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయి.
క్రైస్తవ మతం పేరుతో, హక్కుల పేరుతో బచ్చలకూరి జోసెఫ్, జడా శ్రావణ్ లు వారిని రెచ్చగొడుతున్న రహస్య వ్యక్తులు కచ్చితంగా శిక్షార్హులు.
మత స్వేచ్ఛ అంటే ఎదుటి మతాలను కించపరచడం కాదు.

**తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు..లూకా 23:34**

యేసుక్రీస్తును సిలువ వేస్తున్న సమయంలో, “తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము” అని పలికిన మాటలు ఈనాటి ఈ కుహనా క్రైస్తవులకు గుర్తున్నాయా?..వీరికి గనుక క్రీస్తు మాటలు గుర్తు ఉంటే ఈ హింసా వాదనలు ఎందుకు?

**సహనం అంటే తెలియని, క్షమించడం, ఆదరించడం అంటే తెలియని వీళ్లు క్రీస్తు అనుచరులు కాదు.అందుకే క్రైస్తవుల హృదయాల్లో క్రీస్తు లేదు అని ప్రజలు గొంతెత్తి చెబుతున్నారు**

సకల మానవాళిని ప్రేమించిన కరుణామయుడైన క్రీస్తు ను వీళ్లు అనుసరించడం లేదు.

- **మత స్వేచ్ఛ పేరుతో మత విద్వేషాలను రెచ్చగొట్టే ఇటువంటి వారు భారత రాజ్యాంగ వ్యతిరేకులు.హింసా వాదం ప్రేరేపించేవారు భారత చట్టాల ప్రకారం శిక్షార్హులు.**

**మతం వ్యక్తిగతం.**
గుంపును వెంటేసుకొని, మూక బలం చూపితే అసత్యం, సత్యం కాదు.
మంద బలంతో భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయలేరు. అలా చేసిన వారు కచ్చితంగా దేశద్రోహులే.

**భారత రాజ్యాంగం వర్ధిల్లాలి.**
**భారత్ మాతాకీ జై.**

## నాయకపోడ్‌లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం



- కొత్తగంగారంలో ప్రజలతో ముఖాముఖి - సామాజిక న్యాయ తెలంగాణే తెలంగాణ రక్షణ సేన ధ్యేయమని వెల్లడి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 10**
అశ్వారావుపేట మండలం కొత్తగంగారం నాయకపోడ్ గూడెంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శు క్రవారం పర్యటించి గ్రామ ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. గ్రామ దేవతలను దర్శించుకున్న అనంతరం స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ చీఫ్ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికే అనేక రాజకీయ పార్టీలు



ఉన్నప్పటికీ, వెనుకబడిన వర్గాలకు నిజమైన న్యాయం చేయాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను స్థాపించినట్లు తెలిపారు. ఆదివాసీలు, గిరిజనులు, ఎస్సీలు, ముస్లింలు సహా అన్ని బలహీన వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో సముచిత వాటా దక్కేలా కృషి చేస్తామని చెప్పారు. నాయకపోడ్ వర్గం ఇప్పటికీ తమ ప్రత్యేక గుర్తింపు కోసం పోరాడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, ఆ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం తమ పార్టీ ప్రాధాన్య అంశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో నాయకపోడ్ సమాజానికి చెందిన నాయకులను ఎమ్మెల్యేలుగా, ఇతర ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, రైతులకు గౌరవప్రదమైన సేవలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులకు



స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం ఉచితంగా లభించేలా పోరాడతామని తెలిపారు.స్థానికంగా ఐటీడీఏ ఏర్పాటు సహా ఆదివాసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేస్తామని కవిత హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో సామాజిక న్యాయ తెలంగాణ నిర్మాణమే తమ పార్టీ ధ్యేయమని పేర్కొంటూ, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీతో కలిసి నడవాలని ఆమె పిలుపునిచ్చారు.

## విద్యారంగ సమస్యలపై మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి




విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా వామపక్ష విద్యార్థి సంఘాలు శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించాయి. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థి నేతలు,పోలీసుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఏఐఎస్‌బీ,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,పీడీఎస్‌యూ,ఏఐఎఫ్‌డీఎస్,ఏఐపీఎస్‌య యూ తదితర సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిందని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందలేదని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేయడంతో పాటు విద్యాహక్కు చట్టం--2009ను సమర్థంగా అమలు చేయాలని కోరారు.నూతన జాతీయ విద్యా విధానం--2020కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా రవిచంద్రకు కేటీఆర్ శుభాకాంక్షలు..



**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 10**
బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులైన రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్లమెంటులో పార్టీ విధానాలు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఇదే సందర్భంగా రవిచంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. పార్టీ శ్రేణులు సైతం రవిచంద్రకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశాయి.

# “సమాన అవకాశాలతోనే సుస్థిర సమాజ నిర్మాణం సాధ్యం: డా. ముచ్చ రాజిరెడ్డి”

- విద్య, ఆరోగ్యం, ఉపాధితోనే సమగ్ర అభివృద్ధి
- ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి




**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 10**
ప్రపంచ జనాభా దినోత్సవం (జూలై 11) సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సందేశంలో ఆయన సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య, సమగ్ర ఆరోగ్య సేవలు, మహిళా సాధికారత, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు సుస్థిర సమాజ నిర్మాణానికి పునాదులని పేర్కొన్నారు. జనాభా అంశాన్ని కేవలం సంఖ్యల పరంగా కాకుండా మానవ వనరుల అభివృద్ధి కోణంలో చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సంరక్షణ, ప్రతి యువకునికి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం ద్వారా సమాజం సమతుల్య అభివృద్ధి సాధిస్తుందని వివరించారు. ప్రజల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, లింగ సమానత్వం పట్ల అవగాహన పెంపొందించడం నేటి అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడు సమాజ శ్రేయస్సు కోసం తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని, సమానత్వం మరియు మానవ విలువలను పరిరక్షించే దిశగా కృషి చేయాలని లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి పిలుపునిచ్చారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం



**కరపత్రం ప్రతినిధి బ్యూరో,జూలై 10**
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న హన్మకొండలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు.
శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సుమారు 11,300 మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అలాగే జీవో నెం. 7 ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. హన్మకొండలోని హరిత హోటల్‌లో జరగనున్న ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యావంతులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని ఆయన పిలుపునిచ్చారు.

# జర్నలిస్టులకు పూర్తి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

» ఆర్టీసీ అధికారులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వినతి



**కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 10**
వరంగల్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న విధంగానే ఎటువంటి చార్జీలు లేకుండా పూర్తిస్థాయి ఉచిత బస్సు పాసులను మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు సమాజానికి నిరంతరం సేవలందిస్తున్నారని, వారి విధి నిర్వహణకు ప్రయాణ సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, జర్నలిస్టుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు బొడిగె మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఆడుప నర్సింగరావు, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాస్‌తో పాటు ఇతర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వృత్తి నిబద్ధతే జర్నలిస్టు గుర్తింపు: మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

- ఏఐ సవాళ్లను ఎదుర్కొనేందుకు శిక్షణ కార్యక్రమాలు
- ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ



**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 10**
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నీతి, నిజాయితీ, నిర్భీతితో పనిచేస్తూ వృత్తి గౌరవాన్ని కాపాడుకునేవారే నిజమైన జర్నలిస్టులని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అక్రెడిటేషన్ కార్డులు వృత్తి గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉండాలని, వాటి విలువను దెబ్బతీసే చర్యలు మీడియా రంగానికి హానికరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా రంగాన్ని కలుషితం చేస్తూ అపహాస్యానికి గురిచేసే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజం వృత్తి నిబద్ధతను చాటుకోవడం ద్వారానే పాత్రికేయుల హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించుకోగలమని ఆయన సూచించారు.
సామాజిక మాధ్యమాలు భావ ప్రకటనకు వేదికగా ఉన్నప్పటికీ, అవాస్తవాలు, కల్పిత కథనాల వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు సవాళ్లను ఎదుర్కొనేందుకు వీడియో జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫోటోగ్రఫీ దినోత్సవం తరహాలో వీడియోగ్రఫీ దినోత్సవాన్ని కూడా నిర్వహించే ఆలోచన ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, వీడియో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వీడియో జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా అక్రెడిటేషన్ కార్డులను అందజేశారు.

# ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం..

- రైతుల ప్రయోజనాలే మాకు ప్రథమ ప్రాధాన్యం: ఎంపీ ఈటల
- భేషజాలు పక్కన పెట్టి.. ఉత్తమంగా ఆలోచించండి!



**కరపత్రం ప్రతినిధి మల్కాజిగిరి, జూలై 10**
తెలంగాణ మట్టిబిడ్డగా, ఉద్యమకారుడిగా ఈ రాష్ట్ర రైతాంగం, ప్రజల ప్రయోజనాల విషయంలో తాను రాజీ పడే ప్రసక్తే లేదని బీజేపీ జాతీయ నాయకులు, ఎంపీ ఈటల రాజేందర్ అత్యంత భావోద్వేగంగా, ఘాటుగా ప్రకటించారు. తన కణతపై ఏకే-47 తుపాకీ పెట్టి భయపెట్టినా, నన్ను కాల్చి చంపుతామని బెదిరించినా సరే.. ధర్మం కోసం, ప్రజల పక్షాన నిలబడటానికి ఎంతకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల తీరుపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. రాజకీయాల కోసం రైతుల పొట్ట కొట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోనని, ప్రజాక్షేత్రంలో చీల్చి చెండాడుతానని హెచ్చరించారు. ?ప్రస్తుత నీటి సంక్షోభంపై మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీలో చుక్క నీరు కూడా నిల్వ చేయకుండానే, నదిలో వృథాగా ప్రవహించి కిందకు పోతున్న వరద నీటిని పంప్‌ల ద్వారా సులువుగా ఎత్తిపోయవచ్చనే కనీస లాజిక్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అర్థం చేసుకోవడం లేదని ఈటల ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్టుకు ఎలాంటి బ్యారేజీ లేకపోయినా నీటిని పంపింగ్ చేయడం లేదా అని నిలదీసిన ఆయన.. తాము జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డి ఎస్ ఏ) నివేదికను వ్యతిరేకించడం లేదని, కానీ సాంకేతిక కారణాల సాకుతో నీటిని వృథాగా సముద్రం పాలు చేయడాన్ని తప్పుబడుతున్నామని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వృథా పంతాలకు, భేషజాలకు పోకుండా ఉత్తమంగా ఆలోచించాలని, పిచ్చి ఆర్గ్యుమెంట్లు పక్కన పెట్టి ఇంజనీర్లతో మాట్లాడి పనులు చేయించుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిని పూర్తిగా బయటపెట్టాలని, బాధ్యులెవరో తేల్చి వెంటనే అరెస్ట్ చేసి, అవినీతి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేసిన ఈటల.. కేసీఆర్ మీద కోపంతోనో, రాజకీయ ప్రతీకారంతోనో ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఆ ప్రాజెక్టు కట్టిన డబ్బులు ప్రజలవని, వాటిని వృథా చేసే హక్కు ఎవరికీ లేదన్నారు.
?ఇప్పటికే హైదరాబాద్ మహానగరానికి 107 ఎమ్‌జీడీల నీటి సరఫరా తక్కువగా ఉందని, రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత వస్తే ప్రజలు ఎటు పోవాలని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజానీకాన్ని, ఉత్తర తెలంగాణ, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ప్రజలను ఈ ప్రభుత్వం బోనులో నిలబెడుతోందని దుయ్యబట్టారు. ఇక్కడ ప్రజలు నీళ్లు లేక దుఃఖిస్తున్నారు, ఈ ప్రభుత్వం తప్పు చేస్తోందని జనం బహిరంగంగానే అంటున్నారని ఆరోపించారు. మీ కిందికి నీళ్లు వచ్చినప్పుడే బీజేపీ ఏం చేయబోతుందో నీకు తెలుస్తుంది” అని హెచ్చరించారు. తాము ఎవరి మెప్పు కోసమో, ఎవరో స్క్రిప్ట్‌లు రాసి ఇస్తేనో మాట్లాడే వాళ్ళం కాదని, తామంతా స్వయం ప్రకాశితులమని చెప్తూ.. అలా ఆరోపించే నీచులకు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదన్నారు. తానేదో కాంగ్రెస్ పార్టీని తిట్టడానికి రాలేదని, పని చేయాల్సిన స్థానంలో ఉన్న వారిని బాధ్యతతో ప్రశ్నిస్తున్నానని చెప్పారు. ?మన దేశం వ్యవసాయ దేశమని, 60 శాతం ప్రజలు గ్రామాల్లోనే ఉన్నారని, నీళ్లు ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం ఎప్పుడూ ‘దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తి చివరన’ అని చెప్తుందని, తాను తెలంగాణ మట్టిబిడ్డను కాబట్టి తన సిద్ధాంతం ‘తెలంగాణ ప్రయోజనాలు మొదట, పార్టీ తర్వాత, వ్యక్తి చివరన’ అని చాటి చెప్పారు. ప్రజలకు ఆగ్రహం వస్తే గతంలో కేసీఆర్ లాంటి వాడే గద్దె దిగాల్సి వచ్చిందని, సందర్భం వస్తే ప్రజలు పాతాళంలో పాతర వేస్తారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విమర్శలు బంద్ చేసి, కిందకు వస్తున్న నీటిని పంపింగ్ చేసి రైతులను ఆదుకోవాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కునూరులో గృహ నిర్మాణ భూమిపూజను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నేత పేరుమాండ్ల వెంకటేశ్వర్లు

- నూతన గృహ నిర్మాణానికి శ్రీకారం
- ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)





**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జులై 10**
జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం కునూరు గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు నూతన గృహ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో శుక్రవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయ కొట్టి, గృహ నిర్మాణ భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గృహ నిర్మాణం సాఫల్యవంతంగా పూర్తవాలని ఆకాంక్షిస్తూ గడ్డం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై సేవా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల సారయ్య, బూత్ అధ్యక్షుడు సకినాల కొమురెల్లి, మాజీ బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని గృహ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: నకరకంటి మోహన్ గౌడ్

» ఐనవోలు, నాగపురం లో ఘనంగా ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ
» ఐనవోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్





**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 10**
ఐనవోలు మండల కేంద్రంతో పాటు నాగపురం (ఒంటిమామిడిపల్లి) గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ పాల్గొని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన సవరణలను సకాలంలో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం
ఐనవోలు మండల కేంద్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ‘సర్’ కార్యక్రమానికి ఐనవోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ పాల్గొని, ఓటర్లకు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించి, ఓటర్లకు ‘సర్’ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఐనవోలు మండల అధ్యక్షులు మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, వివరాల్లో ఏవైనా మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు జాబితా ఖచ్చితత్వం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బరిగల కుమారస్వామి, బరిగల ఏలియా, బొల్లెపెల్లి సంపత్, మహమ్మద్ రహీమ్ పాషా, జన్ను కుమారస్వామి, కట్కూరి రాజేందర్, ఆడెపు సుజాతతో పాటు బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) వేణు ఇతరులు పాల్గొన్నారు.

**-నాగపురం (ఒంటిమామిడిపల్లి)లో ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ**
ఐనవోలు మండలంలోని నాగపురం (ఒంటిమామిడిపల్లి) గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఐనవోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ పరిశీలించి, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై స్థానికులతో చర్చించారు.
ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, వివరాల్లోని లోపాలను సకాలంలో సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, చింత ఏలియా, మహమ్మద్ రహీమ్, పెండ్లి సంపత్, గోనె భాస్కర్, మడిగ రాజిరెడ్డి, కడుదూరి తిరుపతి, సంగు శ్రీను, కొట్టం శ్యామ్, గోనె వినయ్, కడుదూరి శైలజతో పాటు బీఎల్ఓ రమ, గ్రామస్థులు పాల్గొన్నారు.